క్లుప్తంగా

పద్మశాలి సంఘం మీడియా రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా కార్యదర్శిగా పట్టణానికి చెందిన రావిరాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో నిర్వహించిన ఎన్నికల్లో రావిరాల శ్రీనివాస్ ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా రావిరాల శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు అన్ని విధాలుగా సహకరించిన పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాట్ రాజ్‌కుమార్, తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్‌లతో పాటు నియోజకవర్గం, జిల్లా నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న కృష్ణయ్య

డిండి : మండల పరిధిలోని తవక్లాపూర్ గ్రామానికి చెందిన కిన్నెర లక్ష్మమ్మ, మద్దెల లక్ష్మమ్మ, లింగసానుపల్లి శిరీష, యాతం ముత్తమ్మ ఇటీవల మృతి చెందారు. కాగా మంగళవారం అదే గ్రామానికి చెందిన పొన్నగంటి కృష్ణయ్య మృతుల కుటుంబాలకు రూ.3వేల చొప్పున మొత్తం రూ.12 వేలు అందజేశారు. అనంతరం వారిని పరామర్శించారు. ఆయన వెంట బ్రహ్మయ్య, జయానందం, జనార్దన్, వెంకటేష్,రవి, ప్రశాంత్, ప్రభాకర్ తదితరులున్నారు.

ఏబీవీపీ నగర కమిటీ ఎన్నిక

దేవరకొండ : ఏబీవీపీ దేవరకొండ నగర నూతన కమిటీని మంగళవారం స్థానికంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ సంఘం జిల్లా సంఘటన మంత్రి రాపాక సాయికుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయడమే కాకుండా దేశభక్తిని సైతం ఏబీవీపీ పెంపొందిస్తుందన్నారు. అనంతరం నగర కార్యదర్శిగా అంకూరి శ్రీకాంత్, సహాయ కార్యదర్శులుగా సంతోష్, శంకర్, శివాని, ఆసీఫ్, రాము, సంగీత, సిద్ధు, ఉపాధ్యక్షులుగా కావ్య, మహాలక్ష్మీ, సాయి, రామాచారి, లోకేష్‌తో పాటు మరికొంత మందిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో యలమల గోపిచంద్ ,అమితేష్, తదితరులున్నారు.


రేపు ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమావేశం

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజియన్ సమావేశంను గురువారం నల్లగొండలోని ఎన్‌జీటీస్ భవనంలో నిర్వహిస్తున్నట్లు అహడక్ కమిటీ కన్వీనర్లు కెఎల్ నాయక్, కడియం రమేశ్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగిన అసోసియేషన్ ముఖ్యుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండలోని దేవరకొండ, నల్లగొండ, యాదగిరిగుట్ట, నార్కట్‌పల్లి, కోదాడ, సూర్యాపేట, మిర్యాలగూడ డిపోల్లో పరిధిలోని అసోసియేషన్ సభ్యులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ఆర్టీసీ అసోసియేషన్ కార్మికులు భారీగా తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు డీవీ రత్నం, డిపో కార్యదర్శి డిబి రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటుపై హర్షం

వేములపల్లి(మాడుగులపల్లి) : స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో స్థానికం సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా హైకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. అదేవిధంగా నవంబర్ 6నుంచి జరిగే సమగ్ర కుల గణన సర్వేలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుంటిగొర్ల కోటేష్‌యాదవ్, సైదులు, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా వినోద్‌నాయక్



మిర్యాలగూడ : దామరచర్ల సీపీఎం మండల కార్యదర్శిగా రెండోసారి మాలోతు వినోద్‌నాయక్‌ను మంగళవారం ఎన్నుకున్నారు. దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వినోద్‌నాయక్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శాఖలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, కోటిరెడ్డి, ఎర్రనాయక్, ఖాజా మోహిద్దిన్, దయానంద్, సుభాని, విజయ్, శ్రీను, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, మట్టయ్య, దుర్గయ్య, శాంతమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు


హాలియా : పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు


మిర్యాలగూడ టౌన్ : తాళ్లగడ్డలో పూజలు చేస్తున్న భక్తులు

హాలియా : సాగర్ నియోజకవర్గంలో అనుముల, తిరుమలగిరి(సాగర్) మండలాల్లోని పలు గ్రామాలతో పాటు హాలియా పట్టణంలో మంగళ వారం నాగుల చవితి పండుగ సందర్భంగా మహిళలు పూజలను ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల వద్ద ఉన్న పుట్ట వద్దకు వెళ్లి నాగదేవతకు పూజలు నిర్వహించారు.

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని తడకమళ్ల రోడ్డులో గల తాళ్లగడ్డ వద్ద శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉన్న నాగుల పుట్టకు నాగుల చవితి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. అలాగే పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద, బాపూజీనగర్‌లో గల నాగుల పుట్ట, బోటింగ్ పార్క్ వద్ద నాగుల పుట్టలతో పాటు పలు ఆలయాలు, దేవాలయాల్లో గల నాగుల పుట్టల వద్ద మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

నాగార్జునసాగర్ : నందికొండలో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణాతీరం లోగల పలు ఆలయాలలో పుట్టలు ఉన్నాయి. భక్తులు పుట్ట వద్ద పసుపు,కుంకుమ,పూలతో పూజలు చేసి అనంతరం పుట్టలో పాలు పోశారు. తమకు తమకుటుంబ సభ్యులకు ఏహానీ కలుగకుండా కాపాడాలని మొక్కుకున్నారు. అనంతరం ఆలయాల్లో శివపార్వతుల వద్ద మొక్కులు చెల్లించుకోని పూజలు చేశారు.

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాల వ్యాప్తంగా పలు గ్రామాల్లో మంగళవారం నాగుల చవితి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిపురారం మండలంలోని బాబుసాయి పేట రోడ్డులో కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలో వెలసి ఉన్న స్వయంభు బంగారు తల్లి, నాగ దేవత, శివ లింగాన్ని మహిళలు తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అక్కడే ఉన్న పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

పెద్దవూర : నాగుల చవితి పండుగను మంగళవారం మండల కేంద్రంలోని శ్రీచంద్రమౌళీశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం దీపావళి పర్వదినం ఐదో రోజున నాగుల చవితి పర్వదినాన్ని జరుపుకుంటారు. వీనిలో భాగంగా నాగదేవత విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సాయంత్రం సమయంలో ప్రమిదలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సుమన్‌మోహన్ శర్మ, రమాదేవి, జయప్రద పాల్గొన్నారు.


పెద్దవూర : నాగదేవత విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు


నాగార్జున సాగర్ : కృష్ణాతీరంలోని సత్యనారాయణస్వామి ఆలయంలో..


తిపురారం : బాబుసాయిపేట వద్ద ..

ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

- సివిల్ సప్లయ్ కమిషనర్, కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


సివిల్ సప్లయ్ కమిషనర్ చౌహాన్, కలెక్టర్ త్రిపాఠితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ డిఎస్ చౌహాన్, కలెక్టర్ ఇలా త్రిపాఠిలను కోరారు. మంగళవారం వారిని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నల్లగొండ జిల్లా కేంద్రంలో కలిసి మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా మండలాల్లో నూతన ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రైస్ మిల్లుల్లో రైతులకు తగిన గిట్టుబాటు ధర దక్కేలా చూడాలని, రైతులు తీసుకొచ్చిన అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


చెక్కులు పంపిణీ చేస్తున్న బాలునాయక్

దేవరకొండ : బడుగు, బలహీన వర్గాల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 68మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.17లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నాయకులు నల్లగాసు జాన్‌యాదవ్, అరుణసురేష్‌గౌడ్, బుజ్జిలచ్చిరాం, వెంకటయ్యగౌడ్, శిరందాసు కృష్ణయ్య, ఎల్లయ్యయాదవ్, కాసర్ల వెంకటయ్య, రాంసింగ్, హరికృష్ణ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం స్థానికంగా యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అఖిల భారత మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడా రు. విద్యారంగ సమస్యలను విద్యార్థి సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆ సంఘం జాతీయ కో–కన్వీనర్ వంగూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిసెంబర్ 14, 15తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో యూఎస్ ఎఫ్ఐ అఖిల భారత మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు హరికృష్ణ, పరశురాం, సౌభాన్, రవీందర్ ఉన్నారు.

ఇంటింటి సర్వే సమగ్రంగా ఉండాలి

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్యూమరేటర్లు,, సూపవర్‌వైజర్లకు ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే ఈ సర్వేలో 76అంశాలపై సమగ్ర సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లు పూర్తి స్థాయిలో వివరాలను తెలుసుకున్న తరువాతనే దరఖాస్తు ఫారాలలో పూర్తి చేయాలన్నారు. ఈ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పడక్బందిగా ఉండాలన్నారు. ఒక్కోక్క అంశంపై ఇంటి యాజమానికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ శర్మ, శానిటరి ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, టీపీఎస్ అంజయ్య, టీ ఎంసీ బక్కయ్య, శ్వేతారెడ్డిలతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్


ఊట్కూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

త్రిపురారం : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నట్లు నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మంగళవారం నిడమనూరు మండలంలోని ఊట్కూరు, మారుపాక గ్రామాల్లో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ స్వతం మాట్లాడుతూ.. కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోకుండ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి శేఖర్ రెడ్డి, యాకూబ్, పరమేశ్వర్ గౌడ్, నందికొండ రామేశ్వరి, మట్టారెడ్డి, చంద్ర శేఖర్, నర్సింగ్ విజయ, కృష్ణయ్య, మహేష్, చంద్రయ్య, మేరెడ్డి వెంకటరమణ, ఏఈఓ మహేశ్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుల సమస్య పరిష్కరించాలని వినతి


ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్: కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హెపటైటిస్‌బీ వ్యాధి ఉన్న రోగులకు స్థానికంగానే ఒక డయాలసిస్ మిషన్ కేటాయించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ నాయకులు మంగళవారం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస సమరథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమలతో వచ్చే కాలుష్యంతో నీరు, గాలి కలుషితమై రోజురోజుకు కిడ్నీ బాధితులు పెరిగిపోతున్నారని, వారికి నీటిద్వారా వచ్చే హెపటైటిస్ బీ సోకితే డయాలసిస్ చేసేందుకు మిషన్లు అందుబాటులో లేదని వారిని నాగార్జున సాగర్ ఏరియా ఆస్పత్రికి రిఫర్ చేస్తున్నారని దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు చొరవ తీసుకుని కిడ్నీ బాధితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కుర్ర సైదానాయక్, పరశురాములు, జగన్‌నాయక్, వదూద్, న్యూమాన్, వినయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ పోరాటం


ఎంప్లాయిస్ ఐడీని అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు జీవన్‌కుమార్, జైపాల్ అన్నారు. మంగళవారం మండలంలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు ఎంప్లాయిస్ ఐడీని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు,చిన్నా,వెంకటన్న తదితరులున్నారు.

'నాకు న్యాయం చేయండి'


పట్టాదారు పాసుపుస్తకాలతో బాధితుడు కుంభం చెన్నకేశవులు దంపతులు

చందంపేట : మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన కుంభం చెన్నకేశవులు తన త్రండి అంకులు కాలం అంటే 1960 నుంచి బుడ్డోనితండా గ్రామంలోని సర్వే నంబర్91లోని 7.24 గుంటల భూమిని కబ్జాకాస్తులో ఉంటూ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇందుకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకాలు సైతం పొందారు. బుడ్డోనితండాకు చెందిన పలువురు మూడేళ్ల కిందట భూమి మాదేనంటూ తమరిని బెదిరించి, దౌర్జన్యంగా ఆక్రమించుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ధరణి ద్వారా భూమిని నిర్ధారించి తన పేరిట నమోదు చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపాడు. దీంతో సర్వేకు వచ్చిన అధికారులు నామమాత్రంగా సర్వే చేసి వెళ్లిపోయారే కాని ఎలాంటి సర్వే నివేదిక అందించకపోవడంతో తీవ్ర కాలయాపన అవుతుందని బాధితుడు పేర్కొన్నాడు. ఇదే అదునుగా చేసుకున్న కబ్జాదారులు ఎలాంటి ఆధారాలు లేకుండా చెన్నకేశవులు నిర్మించుకున్న పశువుల కొట్టాన్ని తొలగించడంతో, భూమిలో వేసుకున్న బోరును సైతం ఆక్రమించారు. ఈ విషయమై చెన్నకేశవులు చందంపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి 70 ఏళ్లుగా కబ్జాకాస్తులో ఉన్న భూమిని తన పేరిట నమోదు చేయించి తనకు తగిన న్యాయం చేయాలని బాధితుడు అధికారులను కోరారు.

సీపీఐ వందేళ్ల వేడుకలను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

దేవరకొండ : సీపీఐ వందేళ్ల వేడుకలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అధ్యక్షతన మంగళవారం దేవరకొండలో నిర్వహించిన సీపీఐ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రభాగాన నిలబడి ఎన్నో పోరాటాలు నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు.సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 26న వాడవాడల ఎర్ర జెండా ఎగురవేసి ప్రదర్శనలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహిం చాలన్నారు. ఈ సమావేశంలో పల్లా దేవేందర్‌రెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ, రమావత్ అంజయ్యనాయక్, ఎండీ మైనొద్దీన్, దేప సుదర్శన్‌రెడ్డి, కనకాచారి, తూం బుచ్చిరెడ్డి, పోలె వెంకటయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, బొమ్మ అచ్చయ్య, జయరాములు, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీ నాయకుల మౌన ప్రదర్శన


మిర్యాలగూడ : నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ బీసీ నాయకులు


వేములపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : బీసీ గర్జన సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం అధిక సంఖ్యలో కాంగ్రెస్ బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి రాజీవ్‌చౌక్ వద్దకు నోటికి నల్ల రిబ్బన్లు ధరించి ప్రదర్శన నిర్వహించారు. బీసీ గర్జన సభలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే పార్టీ అధిష్టానం స్పందించి మల్లన్నపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ నాయకులు బాలు, శ్రీనివాస్, శ్రీను, రామలింగం, నరేందర్‌గౌడ్, బసవయ్యగౌడ్, శ్రీను, యాదగిరి, లక్ష్మీనారాయణ, చాంద్‌పాషా, నాగలక్ష్మీ, కాశయ్య, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మల్లన్న క్షమాపణలు చెప్పాలి

వేములపల్లి : బీసీ గర్జన సభలో సీఎంపై, మంత్రులపై, ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెంటనే క్షమాపణలు చెప్పాలని మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వారు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ బీ ఫాంపై ఎమ్మెల్సీగా గెలిచి సొంత పార్టీ నాయకులనే విమర్శించడం సరికాదన్నారు. ఇప్పటికైన తీన్మార్ మల్లన్న తన తప్పులను తెలుసుకొని బేషరతుగా క్షమాపణలను చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు, గంజి శ్రీనివాస్, పేరెల్లి నగేష్, సందీప్, సత్యం, వినోద్, పుల్లయ్య, పల్లా వెంకటయ్య, భూషణం, వెంకన్న, సుధాకర్, జానకిరాములు పాల్గొన్నారు.

23న 'చలో ఇందిరా పార్క్'


సభ్యత్వాన్ని అందజేస్తున్న శ్రీనువాసులు

డిండి : ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న హైదరాబాద్‌లో నిర్వహించే ×చలో ఇందిరా పార్క్‌≀ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కట్టిబోయన శ్రీనువాస్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఆ సంఘం సభ్యత్వ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, పీఆర్సీ వెంటనే విడుదల చేస్తూ మెడికల్ బిల్లుల సమస్యలు కూడా పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధాకర్, వెంకన్న, కొండారెడ్డి, యాదయ్య, కృష్ణవేణీ, కవిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విజయపురి టౌన్ పోలీస్‌స్టేషన్ తనిఖీ

నాగార్జునసాగర్ : విజయపురిటౌన్ పోలీస్టేషన్‌ను మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు మంగళవారం తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్ రికార్డ్స్, సీజ్ చేసిన వాహనాలు, కేస్‌ఫైల్స్, పోలీస్‌స్టేషన్ పరిసరాలు, పరిశుభ్రత తదితర అంశాలపై తనిఖీ చేశారు. ఎస్ఐ సంపత్‌తో పాటు పోలీసుల సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. వాటి పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. ఆయన వెంట సాగర్ సర్కిల్ సీఐ బీసన్న ఉన్నారు.


తనిఖీ చేస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన



సెమినార్‌లో మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధి

మిర్యాలగూడ : పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో 9, 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం కెరీర్ గైడెన్స్‌పై ప్రముఖ వెలాసిటి ఎడ్యుకేషన్ సొల్యూషన్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. భవిష్యత్‌లో ఏం చదువుకోవాలి, ఎలా చదువుకోవాలి, ఏ కోర్సు ఎంచుకోవాలి వంటి అంశాలపై విద్యార్థులకు వక్తలు వివరించారు. అదేవిధంగా గత సంవత్సరం పదవ తరగతిలో 10, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు లావూరి బాలునాయక్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, వెలాసిటి ఎడ్యుకేషన్ సొల్యూషన్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పివికె.రామన్, పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్, ప్రధానోపాధ్యాయుడు సుజయ్‌కుమార్, వక్త పవన్‌కుమార్, చెన్నూరి రవికుమార్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పెద్దఅడిశర్లపల్లి : అనుమానాస్పద స్థితిలో చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్ద అడిశర్లపల్లి మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దగుమ్మడం గ్రామానికి చెందిన మస్క వెంకటయ్య(32)గ్రామ శివారులోని ఓ రైతు పొలంలోని మామిడి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం రైతు పొలంలోకి వెళ్లగా అక్కడ వెంకటయ్య ఉరేసుకొని మృతి చెంది ఉన్నాడు. ఈ విషయాన్ని గ్రామస్తులకు, గుడిపల్లి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించి విచారణ చేపట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

వేములపల్లి(మాడుగులపల్లి) : గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ఆర్థికాభివృద్ధిని సాధించాలని డీపీఎం డి.సురేంద్ర నాద్‌బెనర్జీ అన్నారు. మంగళవారం మాడుగులపల్లి మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా 26మంది మహిళలకు ఒక్కో యూనిట్‌కు 50చొప్పున పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చంద్రశేఖర్, సీసీలు నాగయ్య, సైదులు, స్వాగత్‌రావు, సిబ్బంది నాగమణి, ఇందిరా, సుజాత, మాధవి, కవిత, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.


మహిళలకు పెరటికోళ్లను అందజేస్తున్న డీపీఎం

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హాలియా : అనుముల మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో రామడుగు, పులిమామిడి, శ్రీనాథపురం గ్రామాల్లో బుధవారం నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు ఏపీఎం కళావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టూటౌన్: ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు దీర్ఘకాలికంగా పరిష్కరించబడడంలేదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగా అరుణ అన్నారు. మంగళవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్‌చంద్ర, శ్యాంసుందర్, గోవర్ధన్, అబ్దుల్ ఖాదర్, వాణిశ్రీ, రమేష్, భిక్షమయ్య పాల్గొన్నారు.